# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 26-03-2016**

టి.ఆర్.ఎస్.ఎమ్. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తక్కెళ్లపల్లి దేవేందర్ రావు శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావును కలిసి గియావుద్దీన్ తుగ్లక్ కాలం నాటి అరుదైన బంగారు నాణేన్ని బహుకరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినందుకు గాను ఈ నాణేన్ని బహూకరిస్తున్నట్లు దేవేందర్ రావు ప్రకటించారు.

పురాతన కాలం నుంచి నేటి వరకు చలామణి అయిన నాణేలు, ఇతర వస్తువులను సేకరించే అలవాటున్న దేవేందర్ రావు దగ్గర వివిధ కాలాలకు సంబంధించిన నాణేలున్నాయి. కాకతీయ సామ్రాజ్య పతనం తర్వాత ఓరుగల్లు ప్రాంతాన్ని ఆక్రమించిన గియావుద్దీన్ తుగ్లక్ కొడుకు, అప్పటి యువరాజు మహ్మద్ బిన్ తుగ్లక్ ఆధ్వర్యంలో వరంగల్లులో ముల్కీ తిలాంగ్ మింట్ ఏర్పాటయ్యింది. ఆ మింట్ లోనే నాణేలు తయారయ్యేవి. అప్పుడు తయారైన బంగారు నాణేన్ని సిఎంకు అందించారు. సదురు నాణెంపై ముల్కీ తిలాంగ్ మింట్ (లాండ్ ఆఫ్ తెలుగు) అని ముద్రించబడి ఉంది.

తనకు అరుదైన నాణేన్ని బహూకరించిన దేవేందర్ రావుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. దేవేందర్ రావు సేకరించిన ఇతర నాణేల గురించి కూడా సిఎం ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు పాపారావు, తెలంగాణ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**